సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'


# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 7 సంచిక 21

ఆదివారం | 26 జనవరి | 2025 | పేజీలు : 2

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది







# ముక్కోటి దేవతల సాక్షిగా..
# ముల్లోకాల సాక్షిగా...
# బ్రహ్మాండంగా మహాకుంభమేళా

## కోట్లాది మంది భక్తుల రాకతో త్రివేణి సంగమ క్షేత్రంలో ఆధ్యాత్మిక జాతర

ప్రయాగరాజ్ లో మహాకుంభమేళా ప్రపంచ దేశాలను ఆకర్షిస్తోంది. భారతీయ వైభవానికి నిలువెత్తు నిదర్శనంగా ఈ సృష్టిలోనే అతి పెద్ద జాతరగా కుంభమేళా సాగుతోంది. శివరాత్రి రోజు వరకు సాగే కుంభమేళాను మించిన పండగ ఈ ప్రపంచంలోనే మరొకటి లేదు.మన కుంభమేళా వైభవం మామూలుది కాదు. ఇంత పెద్ద జనజాతరలను ఎక్కడా చూడలేదని ప్రపంచ దేశాల మేధావులు సైతం అనేక సందర్భాల్లో మెచ్చుకున్నారు. అసలు కుంభమేళా అంటే ఏంటి? ఇది ఎప్పటినుంచి మొదలైంది? అన్నది తెలియాలంటే ఒక సారి చరిత్ర ను రివైండ్ చేయాలి.కుంభమేళా అంటే గొప్ప గేదరింగ్ అని అర్థం.లక్షలాదిమంది ఒకే చోట గుమిగూడి ఒకే దేవుడి ధ్యానంలో తరించే పండుగ. ప్రపంచం లోనే ఓ అద్భుతమైన జాతర. హరోంహర నినాదాలు మార్మోగే సందర్భం. హిందూ సంప్ర దాయంలో ఓ మరపు రాని ఆచారం. ఇంతకీ ఈ కుంభమేళా ను ఎప్పుడు జరుపుకుంటారు? దీనికి గ్రహగతులే ఆధారం. మన దేశంలో నాలుగు ప్రధాన క్షేత్రాల్లో కుంభమేళా జరుపుకుం టాం. గ్రహశాస్త్రం ప్రకారం గురుడు..రవి.. సింహరాశి లో ఉన్నప్పుడు నాసికా త్రయంబకేశ్వర్ దగ్గర కుంభమేళా జరుపుతారు.రవి మేషరా శిలో ప్రేవేశించినపుడు హరిద్వార్ లో నూ... గురుడు వృషభ రాశిలో ఉండి..రవి మకర రాశిలో ఉన్నప్పుడు ప్రయాగలోనూ కుంభమేళాలు జరుపుతారు.గురు..రవి గ్రహాలు రెండూ వృశ్చిక రాశిలో ఉంటే ఉజ్జయినీ క్షేత్రంలో మేళా జరుగుతుంది.ప్రస్తుతం ప్రయాగరాజ్ కుంభమేళాకు సిద్ధం అవుతోంది. కుంభమేళా జరిగనన్ని రోజులూ దేశం నలుమూలలనుంచి వచ్చిన భక్తులతో ప్రయాగ రాజ్ కిట కిట లాడుతుంది. కుంభ మేళా ఈ నాటిది కాదు.వేదాల కాలంలోనే కుంభమే ళాలు ప్రారంభమయ్యాయి.హిందూ పురాణాల్లో ఇందుకు సంబంధించి కథలు కూడా ఉన్నాయి.ఆ కథల ప్రకారం ...దేవతలు తమ బలం తగ్గిపోతోందని భావించారు.తిరిగి మహా బల సంపన్నులు కావాలంటే అమృతాన్ని సాధించాలని అనుకున్నారు. దేవత లకు పరమ శత్రువులైన రాక్షసులతో కలసి క్షీర సాగర మథనానికి రెడీ అయ్యారు. మందర పర్వతాన్ని కూర్మావతారంలో ఉన్న విష్ణు మూర్తి తన మూపురం పై పెట్టుకుంటే ..ఆ పర్వతాన్ని వాసుకి అనే పాము సాయంతో అటు దేవతలు ఇటు రాక్షసులు కవ్వంలా చిలికారు.ఇలా చిలగ్గా చిలగ్గా అమృత భాం డం బయటపడింది.దాన్ని స్వంతం చేసుకోడానికి దేవ తలు దానవులు పన్నెండేళ్ల పాటు భీకరపోరాటం చేశారు.ఈ యుద్ధం చివరల్లో విష్ణుమూర్తి అమృత భాండాన్ని తీసుకుని దేవలోకం పారిపోతాడు.అలా వెళ్లేటప్పుడు ఆ భాండం నుంచి నాలుగు చుక్కల అమృ తం భూమిపై నాలుగు చోట్ల పడిందట.ఆ నాలుగు ప్రాంతాల్లోనే కుంభమేళాలు జర పడం ఆనవాయితీగా వస్తోంది.అమృతం పడిన నదుల్లో పుణ్య స్నానాలు ఆచరిస్తే మహా శక్తి సంపన్నులవుతామని భక్తుల నమ్మకం. ఆ నమ్మకమే కుంభమేళాలకు మూలమైంది. కుంభమే ళాకు కోట్లాది మంది తరలి వస్తూ ఉంటారు. ప్రతీ ఒక్కరి గుండెల్లోనూ శివనామస్మరణం మార్మోగుతూ ఉంటుంది.పుణ్య స్నానం ఆచరిస్తే సకల పాపాలు హరిస్తాయని భక్తులు నమ్ముతారు.ఈ ఆనందంలోనే భక్తులు నృత్యాలు చేస్తారు. సాధు సంతులు సైతం ఆడిపాడతారు.కుంభమేళాకు వెళ్లడం అంటే శివుని దగ్గరకు వెళ్లడమే అనుకుంటారు భక్తులు. సాక్ష్యాత్తూ శివుని కటాక్షం పొందచ్చని నమ్ముతారు.హరోం హర నినాదాలతో నదీతీరం ఆధ్యాత్మిక వాతావరణం తో నిండిపోతుంది. అదొక మధురమైన అనుభూతిగా భావిస్తారు భక్తులు.








## ప్రపంచ దేశాలు మెచ్చిన

# భారతీయ భక్త జన మేళా

## పురాణేతిహాసాల్లో కుంభమేళా ప్రస్తావన





కుంభమేళా ఇప్పటి ఆచారం కాదు.వేదాల కాలం నుంచే ఈ పండుగ జరుగుతూనే వస్తోంది.పురాణాల్లోనూ కుంభమేళా చరిత్ర గురించిన వివరాలున్నాయి.భరత ఖండంలో వేల సంవత్సరాలుగా ఈ మేళా కొనసాగుతూ వస్తోంది.ఏటా కుంభమేళాకు తరలి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతూనే ఉంది.కొన్ని వేల మంది తో ఆరంభమైన జాతర అరవై లక్షల మంది ని ఆకర్షించే స్థాయికి చేరింది. మేళా కు రావడమే మహా పుణ్యమనేది భక్తుల భావన.629 ఏడీ లో చైనా యాత్రికుడు హువాన్ సాంగ్ భారత దేశం పర్యటించాడు.అప్పుడు హర్ష వర్ధనుడు పరిపాలిస్తున్నాడు. అప్పుడే తాను కుంభమేళాను చూసినట్లు హువాన్ తన పుస్తకంలో పేర్కొన్నాడు. 1892లో హరిద్వార్ లో కుంభమేళా జరిగింది.అప్పుడు కొన్ని వేల మంది మేళాకు హాజరైనట్లు అంచనా.ఆ తర్వాత 1903 లో జరిగిన కుంభమేళాకు నాలుగు లక్షల మంది తరలి వచ్చారు.ఇక అప్పటి నుండి ఏటా భక్తుల సంఖ్య విపరీతంగా పెరుగుతూనే ఉంది.1998లో హరిద్వార్ లో జరిగిన కుంభమేళాలో కోటిమంది హాజరైనట్లు అంచనా.2001లో అలహాబాద్ లో జరిగిన మహా కుంభమేళా లో ఆరుకోట్ల మంది హాజరయ్యారు. ప్రపంచంలోనే ఇంత పెద్ద సంఖ్యలో





జనం హాజరైన వేడుక మరొకటి లేదని బిబిసి పేర్కొంది. కుంభమేళాలో లక్షలాది మంది జనం ఒకే సారి పుణ్యస్నానమాచరించడం ఓ అద్భుతం.లక్షలాది మంది భక్తులతో పాటు వేలాదిగా తరలి వచ్చే సాధు.. సన్యాసులతో కుంభమేళా

క్షేత్రాలు కళ కళ లాడుతూ ఉంటాయి. 1895లో ప్రముఖ రచయిత మార్క్ట్వైన్ కుంభమేళాను చూసి ఆశ్చర్యపోయాడు.' ఇదో అద్భుతం. విశ్వాసానికి ఎంత శక్తి ఉంటుందో చాటి చెప్పే మహావిన్యాసం.ఇక్కడికొచ్చే వాళ్లు భక్తితోనో..ప్రేమతోనో లేక భయంతోనో వస్తున్నారనిపించింది.ఎలా వస్తేనేం బీదా బిక్కీ..ఆడ మగ..ముసలీ ముతకా ..అంతా ఒకే చోట ఒకే లక్ష్యంతో గేదర్ అవ్వడం నిజంగా మార్వెలెస్ 'అని మార్క్ట్వైన్ తన ఆటో బయోగ్రఫీలో పేర్కొన్నాడు.కుంభమేళా జరిగే ప్రాంతం ఓ ఆధ్యాత్మిక ప్రపంచం. అని కొనియాడాడు.




## సాధు సంతుల విన్యాసాలతో

# పరమశివుని జాతర



### కల్పవాసీ దీక్షలతో నిష్టాగరిష్ట క్రతువులు

సాధు సన్యాసుల ప్రవచనాలు..పుణ్య స్నానాలు... పరమేశ్వరుడి కోసం కొన్ని లక్షల హృదయాలు ఒకే సారి తన్మయత్వంతో భక్తితో ధ్యానం చేసే లోకం.శివనామ స్మరణ తప్ప వేరే ఆలో చనలే ఉండవు.కుంభమేళా అనగానే సాధు సన్యా సులు గుర్తుకు వస్తారు.వీరిలో డిఫరెంట్ టైప్ సాధువులు ఉంటారు.వాన ప్రస్థానా శ్రమా న్ని పాటించే కల్పవాసీలు అత్యంత నిరాడం బర జీవితాన్ని గడుపుతారు .కుంభమేళా జరిగినన్ని రోజులూ వీళ్లు గుడిసెల్లో నదీ తీరపు ఇసుక మీదే శయనిస్తారు. సత్యా న్వేషణ కోసం వచ్చే భక్తుల కు ఆధ్యాత్మిక ప్రవచనాల తో దిశా నిర్దేశనం చేస్తూ ఉంటారు వీళ్లు.సర్వం శివమయం.ఆ పరమ శివుని అన్వేషణ కోసమే జీవితాన్ని ఖర్చు చేయాలి అనేది వీరి ఫిలాసఫీ.రోజుకు మూడు సార్లు పవిత్ర నదీ స్నానం ఆచరిస్తారు.రోజుకు ఒక్క సారే భోజనం చేస్తారు. మిగతా సమయమం తా ధ్యానం.. దర్మోపన్యా సాలతో భక్తులను అలరించడం వీరి మార్గాలు.ఇక కుంభమేళాకే అలంకారం నాగ సాధువులు.ఏళ్ల తరబడి తైల సంస్కారం లేకుండా.. జడలు కట్టిన జుట్టు..వంటినిండా బూడిద రాసుకుని...నగ్నంగా సంచరిస్తూ






ఉంటారు.జటా ఝూట ధారిని కొలిచే జీవితాలకు వేరే సంస్కారాలు..సంబరాలూ అవసరం లేదనేది నాగ సాధువుల నమ్మకం.గడ్డ కట్టే చలికాలంలో సైతం నాగ సాధువులు నగ్నంగానే ఉంటారు.శివ ధ్యానం చేయడం కుంభ మేళాల్లో హరోంహర నినాదాలతో ఊరేగిం పులు నిర్వహించడం..భక్తి పాటలతో మైమరచి పోవడం వీరి ప్రత్యేకతలు. కుంభ మేళా లు జరిగినపుడు ప్రత్య క్షమయ్యే నాగ సాధువులు మిగతా సమయంలో అజ్ఞాత వాసంలో ఉంటారు.వారు ఎక్కడుంటారు..ఏం చేస్తారు..అనేవి ఎవరికీ తెలీవు. కుం భమేళాకు వచ్చే భక్తులకు అడుగడు గునా మధురానుభూతులే. సామూ హికంగా భక్తిపాటలు పాడుకోవడం నిరు పేదలకు లక్షలాదిగా అన్నదానం. .సన్యాసుల ఆధ్యాత్మిక ప్రవచనాలతో.. ఓ వింత లోకంలో ఉన్నట్లే ఉంటుంది.కోట్లాది జతల కళ్లు ఆ సర్వేశ్వరుడి రూపాన్నే కాంక్షిస్తాయి.కోట్లాది హృదయాలు శివనామ స్మరణంతోనే పులకిస్తాయి.లోకం.. దేహం..అంతా శివమయమే అవుతుంది.భం భం భోలే అంటూ నినాదాలు నాభిలోంచి ....గుండెలోతుల్లోకి...గంగమ్మలా పెల్లుబికి... అక్కడి నుంచి బాహ్య ప్రపంచంలోనికి ఉబికి వస్తాయి. ...ఆ ఆధ్యాత్మిక తరంగమే ఆకాశాన్ని తాకి కైలాస నాథుని పలకరించి వస్తుంది.భక్తుల హృదయాల్లో ఇక వేరే ఆలోచనలు ఉండవు.ఒక్క సారి కుంభమేళాలో పుణ్య స్నానమాచరిస్తే వెయ్యి కార్తీక స్నానాల పుణ్యం వస్తుందని నమ్మకం.వేలాది అశ్వమేథయాగాల ఫలం..ఈ ఒక్క స్నానం వల్లనే ప్రాప్తిస్తుందట.కొన్ని లక్షల సార్లు భూమి చుట్టూరా ప్రదక్షిణం చేసినంత ఫలం దక్కుతుందని కూడా నమ్ముతారు.ఇన్ని నమ్మకాలు ఒకే చోట గూడుకట్టుకుని ఉన్నాయి కాబట్టే కుంభమేళాలకు ఏటా ప్రాధాన్యత పెరుగుతూనే వస్తోంది.









# కుంభమేళా నిర్వహణే ఓ అద్భుతం

## కోట్లాది మంది తరలి వచ్చినా లోటు రానీయని వైభవం

కుంభమేళాల్లో ఓ వింత ఏమిటంటే..దాదాపు కోటి మందికి పైనే భక్తులు ఒకే చోటకు వచ్చినా నెలన్నరకు పైగా పుణ్యస్నానాలు ఆచరించేటప్పుడుకానీ..ఇతరత్రా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేటప్పడు కానీ ఎక్కడా ఏ ఇబ్బందీ కనిపించదు.చాలా క్రమశిక్షణతో భక్తులంతా ప్రశాంతంగా ఈ పవిత్ర యాత్ర ను పూర్తి చేస్తారు.అందుకే లక్షలాది మంది తరలి వచ్చినా ఒకటీ అరా సందర్భాల్లో మాత్రమే తొక్కిస లాటలు జరిగాయి. కుంభమేళాను ఆర్గనైజ్ చేయడమంటే మాటలు కాదు.ఇసకేస్తే రాలని జనసమూహానికి ఏ లోటూ రాకుండా... ఏ అవాంతరం రాకుండా పవిత్ర జాతరను నిర్వహించాలంటే శక్తికి మించిన పని.అందరికీ అన్ని ఏర్పాట్లు చేయడమంటే చాలా కష్టం.అయితేనేం వేల సంవత్సరాలుగా ఈ జాతర ఇలా సాగుతూనే ఉంది. పరమ శివుడే తన జాతరను నిరాటంకంగా నడిపించు కుంటున్నాడని సాధువులు అంటూ ఉంటారు.2013లో ప్రయాగలో పూర్ణ కుంభమేళా జరిగింది.తిరిగి ఇపుడు జనవరి 13 న ప్రయాగ్ రాజ్ లో మహాకుంభమేళా ఆరంభమైంది. ఇప్పటికే 11కోట్ల మందికి పైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ప్రపంచంలో దీన్ని మించిన జన జాతర మరొకటి లేనే లేదు. మును ముందు రానే రాదు. ఇది భారత్ కే సాధ్యమైన వసుధైక కుటుంబపు ఆధ్యాత్మిక విజయం అంటారు పండితులు.









అనిల్ కుమార్ కుంట....
SANDESH PLUS
93933 44405

